క్లుప్తంగా

పోడు భూములకు హక్కులు కల్పించాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

కారేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసిన పోడు భూములకు హక్కు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం సింగరేణి మండల కమిటీ సమావేశం ఉసిరికాయలపల్లి సర్పంచ్ భానోత్ భస్సీలాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్‌లోనే హక్కుపత్రాలు ఇస్తామని చెప్పి, గ్రామ సభలు నిర్వహించి, డీఎల్‌సీ దగ్గరే ఆపిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరభద్రం, నాగేశ్వరరావు, నరేంద్ర, రామారావు, దేవప్రకాష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

వైరా: వైరా మున్సిపాలిటీలో ఆక్రమణకు గురైన రహదారులు, ఎన్‌ఎస్‌పీ కాల్వలను వెలికి తీసి అక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు శనివారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడారు. మున్సిపాలిటీలో పలు రోడ్లు అన్యాక్రాంతమైనవన్నారు. శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి మధిర రోడ్డు గురుకుల పాఠశాల వరకు ఉన్న ఎన్‌ఎస్‌పీ కాల్వ ఆనవాళ్లు లేకుండా ఆక్రమించుకుని శాశ్వత నిర్మాణాలు చేశారన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీఓ ఇటికాల భాస్కర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి రాఘవరావు, నాయకులు రామకృష్ణ, అశోక్, కృష్ణ, కొండ, ముత్తయ్య, వెంకటి, షరీఫ్, రాంబాబు పాల్గొన్నారు.

నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు

ఏన్కూరు: నిరుద్యోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యర్రబాబు తెలిపారు. స్థానిక ఠాగూర్ కల్యాణమండపంలో వైరా నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు జాగర్లమూడి రంజిత్‌కుమార్, నాగులమీరా, మానిగా కోటి, అఖిల్, బాణోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

సత్తుపల్లిటౌన్: జిల్లాలోని యాదవులందరు చైతన్యవంతులై ఐక్యతతో అన్ని రంగాల్లో రాణించాలని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సత్తుపల్లిలోని లక్ష్మి మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణం, యాదమ్మ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌రావు, రాజేశ్వరరావు, డాక్టర్ పెద్దిరాజు, గోపాలరావు, రాంబాబు, నర్సింహారావు, వీరభద్రం, గంగులబాబు, గంగరాజు, అప్పారావు, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, రాజు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను సత్కరించిన మట్టా దయానంద్

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కొనపాక శ్రీనివాస్‌ను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, విజయ్‌కుమార్ శనివారం సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సత్యనారాయణ, రంగారావు, ప్రసాద్, గోవర్ధన్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

కొణిజర్ల: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజియనల్ కమిటీ సభ్యుడు పెనగ వెంకన్న అలియాస్ విక్రమ్ ఆశయాలు కొనసాగించాలని ఆ పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీమ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో అందుకు సంబంధించిన పోస్టర్లను ఆయన శనివారం మండలంలోని రామనరసయ్యనగర్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 11న గూడూరులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పఠాన్ ఖాసీమ్ ఖాన్, ఆంగోత్ బాషా, బాణోత్ కిషన్, దస్రు, పీవైఎల్ జిల్లా నాయకుడు చల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'విజయ' విద్యార్థులకు సెమినార్

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇరిగేషన్, హైడ్రాలిక్ స్ట్రక్చర్ అనే అంశంపై అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ కె.శిమెలా సెమినార్ నిర్వహించారు. ఐదు రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ జాన్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సివిల్ హెచ్‌ఓడీ రజిత, అధ్యాపకులు పాల్గొన్నారు.



విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీలు రాక పేరుకుపోయిన ధాన్యం బస్తాలు

- గిట్టుబాటు కాని ప్రభుత్వ ధర
- కేంద్రాలకు రాని ఏ-గ్రేడు ధాన్యం
- తేమశాతం పేరుతో కొర్రీలు
- సీతారాంపురం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక్క బస్తాధాన్యం రాని వైనం

ప్రైవేటుకే మొగ్గు



సీతారాంపురంలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్)

కారేపల్లి: ఈ ఏడాదైనా ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని, కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని.. ఆశించిన అన్నదాతకు నిరాశే మిగిలింది. చేసేదేమిలేక రైతన్న ప్రైవేటు వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రైవేటు వారు అధిక ధర కల్పించటంతో అటువైపుగా మొగ్గుచూపించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతం పేరుతో కొర్రీలు, లారీలు రాక, కల్లాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండటంతో వానస్తే పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈ ఏడాది కారేపల్లి మండలంలో 5,450ఎకరాల్లో వరి పంటసాగు చేశారు. కాగా.. కారేపల్లి సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నవంబర్ నెలలోనే ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ మద్దతు ధర ఏ – గ్రేడు రకానికి క్వింటాకు రూ.2,060మాత్రమే ఉండటం, ప్రైవేటుగా ధర క్వింటాకు రూ.2,300లు పలుకుతుండటంతో.. ఏ–గ్రేడు వరి వేసిన రైతులు అసలు ధాన్యం కొనుగోలు కేంద్రాల వైపే చూడట్లేదు. కామన్‌గ్రేడు రకం వేసిన కొందరు రైతులు మాత్రమే.. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రూ.2,040కు అమ్ముకోవడానికి ధాన్యం కొనుకోలు కేంద్రానికి వస్తున్నారు. కామన్‌గ్రేడుకు ప్రభుత్వ ధర ఎక్కువ ఉన్నా, తేమశాతం పేరుతో కొర్రీలు, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, హమాలీ ఖర్చులు ఎక్కువ అవుతుండటంతో.. కామన్‌గ్రేడు వరి వేసిన రైతులు సైతం ప్రైవేటు వైపు మొగ్గుచూపుతున్నారు. దళారులు వరి పొలాల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తుండటంతో.. ఖర్చులు, శ్రమ తగ్గుతాయన్న ఆశతో దళారులను ఆశ్రయిస్తున్నారు.

వెలవెలబోయిన సీతారాంపురం కొనుగోలు కేంద్రం..

సీతారాంపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్‌లోనే ప్రారంభించారు. ఇప్పటి వరకు అమ్మకానికి ఒక్క ధాన్యం గింజ రాలేదు. ప్రభుత్వం సన్నాలకు మద్దతు ధర కల్పించకపోవటం, సీతారాంపురం ప్రాంతంలో అందరు రైతులు వరి సన్నాలే పండించటంతో రైతులు ప్రైవేటుకే అధిక ధరకు అమ్ముకుంటున్నారు.

లారీలు రాక పేరుకుపోయిన ధాన్యం బస్తాలు..

ఇదిలా ఉంటే.. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కామన్‌గ్రేడ్ వరి రకం ధాన్యం అధిక మొత్తంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తున్నారు. ఇప్పటి వరకు ఈ కేంద్రానికి 6,052 బస్తాల ధాన్యం (2420.80 క్వింటాలు) రైతులు తీసుకరాగా, లారీలు రాకపోవడంతో.. 3,203 బస్తాల ధాన్యం కల్లాలోనే పేరుకుపోయి ఉన్నాయి.

వారం రోజులుగా ఎదురుచూస్తున్నాం..



ధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలు రాక పోవడంతో.. పెద్ద ఎత్తున ధాన్యం నిలువలు పేరుకుపోయాయి. వారం రోజులుగా లారీల కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. వర్షం వస్తే మా పరిస్థితి ఏంటి..? అధికారులు ఇప్పటికైనా స్పందించి, లారీలను తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రానికి రప్పించి, ధాన్యంను మిల్లులకు తరలించాలని కోరుతున్నాం.

– బొగ్గారపు ముఖర్జీ, రైతు, విశ్వనాథపల్లి

మద్దతు ధర చెల్లించాలి..



ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర చెలించాలి. సన్నాలకు కేవలం క్వింటాకు రూ.2,060 మాత్రమే ఇస్తుంది. దీంతో సన్నాలను క్వింటాకు రూ.2,300ల ధరకు ప్రైవేటుకు అమ్ముకోవాల్సి వస్తుంది. దళారులకు పంట అమ్ముకుంటే, పైకం చెల్లించేటప్పుడు గ్యారంటీ లేకపోయినా.. చేసేదేమి లేక రైతులు దళారుల వైపు మొగ్గు చూపి అయోమయంలో పడాల్సి వస్తుంది.

–అజ్మీర నారాయణ, రైతు, బొక్కలతండా

మోడ్రన్ దోబిఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు

సత్తుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సత్తుపల్లి పట్టణంలో 1.45 కోట్లతో మోడ్రన్ దోబిఘాట్ సంయుక్త ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి నిధులు మంజూరైయ్యాయని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం నాయకులతో కలిసి దోబిఘాట్ ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో రాము, సత్యనారాయణ, శ్రీనివాసరావు, నాగు, రామకృష్ణ, సోమయ్య, కృష్ణయ్య, రాధాకృష్ణ, ఫారెస్ట్ సత్యనారాయణ, రాధాకృష్ణ, నాగభూణం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభిమానులు ప్రచురించిన సండ్ర సైన్యం నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్ రావు, ఎస్.కె.రఫీ, మల్లూరు అంకమరాజు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ డైరీ..

1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ బాధ్యులు శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్‌వి రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవంతి, కోశాధికారి రాము, నాయకులు పవన్, రామారావు, సోమయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

కల్లూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లభాషకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కల్లూరు ప్రభుత్వ హైస్కూల్‌లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టును నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం ఎమ్మెల్యే బహుమతులు అందించారు. అనంతరం మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈఈ రాంబాబు, ఏఈ వెంకటేశ్వరరావు, హెచ్ఎం మాధవరావు, ఈఎల్‌టీఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ శిరీష, కన్వీనర్ వీరస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు పాలెపు రామారావు, లక్కినేని రఘు, చందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కారేపల్లి: మిర్చి తోటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి/తల్లాడ: మిర్చి పంటలు వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు రామ్మూర్తి నాయక్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బృందం పర్యటించి మిర్చి పంటలను పరిశీలించారు. రైతు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తల్లాడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామ్మూర్తినాయక్, రమేష్ మాట్లాడారు. రైతులు వేలకు వేలు పెట్టుబడిపెట్టి మిర్చిపంట వేస్తే.. నల్లి తెగులు రూపంలో పంటలన్ని నాశనమయ్యాయన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, గద్దం వెంకటేశ్వర్లు, ధరావత్ భద్రునాయక్, గోపాల్ నాయక్, ప్రకాశ్‌బాబ్, తాడ్వాయి రాములు, భూక్యా శ్రీను, గుండ్ల జగన్నాధం, భూక్యా బాలు, రవి, హుస్సేన్, రైతు సంఘం జిల్లా నాయకులు తాతా బాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మిస్ట్' కళాశాలలో సంక్రాంతి సంబురాలు

సత్తుపల్లిరూరల్: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ హరికృష్ణ ప్రారంభించారు. బాలికలకు రంగోలి(ముగ్గులు) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 320మంది విద్యార్థినులు పాల్గొని 80 ముగ్గులను వేశారు. బాలురకు పతంగులు వెగురవేయటం, కిల్లా, టగ్ ఆఫ్‌వార్ లాంటి పల్లె క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి చేతులమీదుగా బహుమతులు అందించటం జగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాంబశివరావు, చైర్మన్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ విభాగం డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

కల్లూరు రూరల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం యజ్ఞనారాయణపురంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావిసూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్, సీడీపీఓ కృష్ణకుమారి మాట్లాడారు. ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రముఖులు హనుమంతరావు, శ్రీనివాసరావు, రవి, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ హనోక్

కల్లూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైన అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సీఐ హనోక్ తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరుపోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. కోడి పందేలు, పేకాటలకు గానీ ఎవరైన తోటల యజమానులు తమ తోటలను కిరాయికి ఇచ్చినట్లెతై వారి మీద కూడా కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.కొండలరావు, ఏఎస్సైలు పుల్లారావు, చారి తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కారేపల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బానిసలుగా మారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసు జన జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బన్సిలాల్, గ్రామ పోలీసు అధికారి శంకర్, కళాబృందం ఇన్‌చార్జీ వెంకట్, రవీందర్‌బాబు, యోహాన్, సిసింద్రీ, పాషా, ఉమాదేవి, స్వప్న, లక్ష్మణ్, ఉపేందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వరి నాట్లు పరిశీలించిన ఏడీఏ



కూలీలతో కలిసి నాటు వేస్తున్న ఏఓ బాలాజీ, పరిశీలిస్తున్న ఏడీఏ బాబూరావు

కొణిజర్ల: మండలంలోని మల్లుపల్లిలో రైతు కృష్ణార్జునరావు పశ్చిమ బెంగాల్‌కు చెందిన కూలీలతో వేయిస్తున్న వరి నాటును వైరా ఏడీఏ యం.బాబూరావు, కొణిజర్ల ఏఓ డి.బాలాజీలు శనివారం పరిశీలించారు. బెంగాలీ కూలీలు కుదురుకు ఒకటి రెండు మొక్కలు మాత్రమే పెడుతూ వరుస క్రమంలో అందంగా నాటుతున్నారని అభినందించారు. ఈ వేసవిలో వైరా నియోజకవర్గ పరిధిలో ఒక్క కొణిజర్ల మండలంలోని రైతులు సుమారు 7 వేల ఎకరాలలో వరి నాట్లు వేయనున్నట్లు తెలిపారు. ఎన్ఎస్‌పీ ఆయకట్టు కింద మార్చి నెలాఖరు వరకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

బోనకల్/చింతకాని: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, కూచిపూడి లక్ష్మణ్‌రావు తెలిపారు. బోనకల్ మండలంలో రావినూతల ఉన్నత పాఠశాలలో, చింతకాని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంగ్లీష్ భాషపై విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాన్ని గుర్తించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. బోనకల్‌లో స్పెల్ విజార్డ్‌లో ప్రథమ స్థానంలో రాహుల్, ద్వితీయ స్థానంలో రిత్విక విజయం సాధించారు. అలాగే స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ స్థానంలో ప్రవీణ, ద్వితీయ స్థానంలో శ్రీవల్లి విజయం సాధించారు. చింతకానిలో స్పెల్ విజార్డ్‌లో ప్రథమ స్థానంలో నిస్సీ, ద్వితీయ స్థానంలో నరేంద్రచారి విజయం సాధించారు. అలాగే స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ స్థానంలో శ్రీహర్ష, ద్వితీయ స్థానంలో ఉమార్చన విజయం సాధించారు. విజేతలకు మెమెంటోలు, ధృవీకరణ పత్రాలను అందజేశారు. వారిని చింతకాని మండల విద్యాశాఖాధికారి మోదుగు శ్యాంసన్ అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎల్లా మండల కో–కన్వీనర్లు శ్రీహరి, శంకర్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి చలపతిరావు, బోనకల్, జానికీపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నకుమారి, హరిప్రసాద్, రావినూతల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, చింతకాని ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారావు, ధర్మరాజు, వరలక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



బోనకల్: విజేతలకు మెమెంటోలను అందజేస్తున్న శ్రీనివాసరావు



చింతకానిలో..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జెడ్పీహెచ్ఎస్ యూపీఎస్‌లో కన్వీనర్ ఎస్.రాజేశ్వరరావు అధ్యక్షతన ప్రతిభా పోటీలను శనివారం నిర్వహించారు. ప్రశ్నపత్రాలను నోడల్ ఆఫీసర్ నక్కా రాజేశ్వరరావు విడుదల చేశారు. స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ లపై పోటీలను నిర్వహించారు. స్పెల్ విజార్డ్‌లో పలు పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. వీరు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు కో–కన్వీనర్ వేమురత్నాకర్ తెలిపారు. విజేతలకు సదాశివునిపాలెం హెచ్ఎం అజయ్‌కుమార్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రమోదిని, కవిత, పద్మావతి, అరుణతార, శేఖర్, శ్రీనివాసరెడ్డి, శేషాచార్యులు, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఆంగ్లంపై అవగాహన ఉండాలి..

ఏన్కూరు: ఆంగ్లభాషపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు శైలా కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీఈఆర్‌టీ మరియు ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్ట్‌ను శనివారం నిర్వహించారు. ఈ టెస్ట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రప్రకాష్, శంకర్‌రావు, లత, రాంచందర్, రాజు, శ్రీను పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు



ఏన్కూరు: సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మధిర, తల్లాడ విద్యార్థులకు బహుమతులు

మధిర/తల్లాడ: సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యాన ఖమ్మంలో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో మధిర మండలం, తల్లాడ మండలం విద్యార్థులకు బహుమతులు లభించాయి. ఇంగ్లీష్ మీడియం విభాగంలో మడుపల్లి హైస్కూల్ విద్యార్థి కూరపాటి వైష్ణవి జిల్లా టాపర్‌గా నిలవగా దెందుకూరు హైస్కూల్ విద్యార్థి మోక్షిత్ రెండో బహుమతి, తెలుగు మీడియంలో మర్లపాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి నెల్లూరి దివ్యభాను జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. తల్లాడ మండలంలోని బాలభారతి విద్యార్థిని పసుమర్తి యోగిత జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. నిఖిత శివాని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోలా పద్మావతి, షేక్ నాగూర్ వలి, తోట నరసింహారావు, బూసా కోటేశ్వరరావు, కారుమంచి కష్ణయ్య, తోట జ్యోతిర్మయి, రమాదేవి, కోట వెంకట్, తెల్లమేకల శ్రీనివాసరావు, బాలభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కేఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు అభినందించారు.



మధిర: బహుమతి అందుకుంటున్న వైష్ణవి

రాష్ట్రస్థాయికి 'టాలెంట్'విద్యార్థి..

సత్తుపల్లిటౌన్: తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షల్లో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఆర్.రమ్యశ్రీ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించింది. ఈమేరకు ఆమె రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు తెలపగా, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



సత్తుపల్లిటౌన్: బహుమతి అందుకుంటున్న రమ్యశ్రీ



తల్లాడ: బహుమతి అందుకుంటున్న యోగిత

ఉపాధిహామీ పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

సత్తుపల్లిరూరల్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలను కలిసి కేంద్రం అనుసరిస్తున్న కూలీల వ్యతిరేక విధానాలపై కూలీలతో మాట్లాడారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం ఉపాధి కూలీల కోసం తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎన్ఎంఎంఎస్, నేషనల్ మొబైల్ మోనిటర్ సిస్టం పేరుతో కూలీల పొట్టకొడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, నూనె, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. కూలీలందరు ఐక్యమై రానున్న కాలంలో ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు బీరయ్య, లక్ష్మీ, సునీత, స్రవంతి, రాములమ్మ, వెంకటలక్ష్మి, ప్రమీలారాణి, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న ఆదినారాయణ

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వైరా: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీ రవీంద్రనాయక్ అన్నారు. శనివారం వైరాలో బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మసిపూసి మారేడు కాయ మాదిరి మాయ మాటలతో సీఎం కేసీఆర్ కాలం వెళ్ల బుచ్చుతున్నారన్నారు. కార్యక్రమంలో వైరా అసెంబ్లీ పధారి విద్యాసాగర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ నాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణ , వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యం..

కల్లూరు: తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. కల్లూరు ఇమేజ్ గార్డెన్స్‌లో శనివారం పార్టీ మహాసమ్మేళనం వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల్లో 289 పోలింగ్ బూత్‌ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, ఇన్‌చార్జ్ వెంకట్రామయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి అప్పారావు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నాగేశ్వరరావు, సుదర్శన్ మిశ్రా, కల్లూరు, సత్తుపల్లి మండలం, పట్టణ, వేంసూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి, పర్సా రాంబాబు, ఆపద వెంకట్రామారావు, బొర్రా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



వైరా: మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్రనాయక్